క్లుప్తంగా

మోదీతోనే దేశం అభివృద్ధి



మహబూబాబాద్ అర్బన్: దేశంలో పేద, మధ్య ప్రజలకు పదేళ్లుగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న మోదీ ముచ్చటగా మూడో సారి ప్రధాని అవుతారని బీజేపీ బూత్‌స్థాయి ఇన్‌చార్జ్ శ్యామ్‌సుందర్ శర్మ, అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు సెంటర్‌లో మంగళవారం ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్ కోడలు ప్రియాంక ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా శ్యామ్‌సుందర్ శర్మ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ హయాంలో దేశం అభివృద్ధి చెందిందని, దేశాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళీ, నాయకులు ఆకుల శ్రీనివాస్, రేష్మ, పద్మ, రవి, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



కురవి: మండలంలోని రాజోలు జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఫుట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని పాఠశాల హెచ్‌ఎం అల్ల రవి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో క్రీడాకారులు రవికుమార్, విజయ్‌చందర్, శ్రీనాథ్, ఉపాధ్యాయులు దామోదర్, బీకు, సురేష్, లింగమూర్తి, రవికుమార్, రాజేశ్వరీ, వీరభద్రం పాల్గొన్నారు.

హుస్సేన్‌నాయక్ పరామర్శ..



మహబూబాబాద్ అర్బన్: బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఒద్దిరాజు రామచంద్రరావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఖమ్మం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ రామచంద్రరావును పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఆరోగ్యం కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాయిని ధర్మారెడ్డి, మాజీ ఎంపీపీలు చేలూ వెంకన్న, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు పల్లె సందీప్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నమల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



కేసముద్రం: చిన్ననాటి స్నేహితురాలు కష్టాల్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న కేసముద్రంస్టేషన్ జెడ్పీఎస్ఎస్‌కి చెందిన 1990–91 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వవిద్యార్థులు స్పందించి, రూ.50వేల ఆర్థికసాయాన్ని మంగళవారం అందజేశారు. బాల్య స్నేహితురాలు జ్యోతి భర్త వెంకటేశ్వర్లుకు ఇటీవల ప్రమాదం జరిగింది. బాల్యమిత్రులంతా కలసి ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో కిషోర్, బాలకృష్ణారెడ్డి, కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, కన్నయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత



కొత్తగూడ: పీడీఎస్ బియ్యం తరలిస్తున్న ఆటోను సీజ్ చేసినట్లు ఎస్సై దిలీప్ తెలిపారు. ఎన్నికల తనిఖీల్లో భాగంగా పొగుళ్లపల్లిలో ఆటోలో 4.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించి, సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వివరించారు. ప్రభుత్వం సరఫరా చేసిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

'కాంగ్రెస్‌ను నిలదీసేది బీఆర్‌ఎస్ ఒక్కటే'

పెద్దవంగర: కాంగ్రెస్‌ను నిలదీసేది బీఆర్‌ఎస్ ఒక్కటేనని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు బావోజీతండాలో ఎంపీ అభ్యర్థి మరేపల్లి సుధీర్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీను, ముజీబ్, జ్ఞానేశ్వరచారి, కృష్ణారెడ్డి, చిలుక భిక్షపతి పాల్గొన్నారు.

హామీలు అమలు చేయడమే ధ్యేయం

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

కురవి: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. మంగళవారం సీరోలు మండలం కొత్తూరు(సీ), తాళ్లసంకీస, ఉప్పరిగూడెం, కాంపల్లి, సీరోలు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు కోసం సన్నాహక సమావేశాలు నిర్వహించారు. కొత్తూరు(సీ), సీరోలు గ్రామాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ ఉండదని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీజేపీని బొందపెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీరోలు మండల అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, మలిశెట్టి వేణు, సూడి ఉపేందర్‌రెడ్డి, ప్రతాపని బిక్షమయ్య, కాలం రవీందర్‌రెడ్డి, కొప్పుల వెంకటరెడ్డి, పాషా పాల్గొన్నారు. అనంతరం కొత్తూరు(సీ)లో పదో తరగతిలో 9.2 జీపీఏ సాధించిన గద్దల నవ్యను ఎమ్మెల్యే సన్మానించారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం

నెల్లికుదురు: సన్న, చిన్న కారు రైతులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యమని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని ఆలేరు గ్రామంలో స్థానిక నాయకులతో కలసి బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా మంగళవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు యాదవరెడ్డి, సత్యపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ గౌడ్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: బలరాంనాయక్ గెలిపించాలని కోరుతూ మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల గ్రామంలో నాయకుడు నర్సింగ శ్రీనివాసు ప్రచారం చేశాడు. కార్యక్రమంలో సత్తిరెడ్డి, రవి, కిరణ్, రవికిరణ్ పాల్గొన్నారు.



కురవి: కొత్తూరు(సీ) పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

నెహ్రూసెంటర్: బలరాంనాయక్ గెలుపు గ్యారంటీ అని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, శ్రావణ్, చిరంజీవి, యాకమ్మ, పద్మ పాల్గొన్నారు.

నర్సింహులపేట: బలరాంనాయక్‌ను గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పల్లా మాలతిరెడ్డి పెద్దనాగారం పరిధిలోని పలు తండాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బొబ్బ సామిరెడ్డి, రామకృష్ణ, రాజేందర్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని మచ్చర్ల గ్రామంలో మంగళవారం ఉపాధి పనుల వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నూనావత్ రాధ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో నాయకులు పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్నయాదవ్, పెసరి శివ, కట్ల విష్ణుగౌడ్ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: బలరాం నాయక్‌ను మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ పలు వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, నాణ్యనాయక్, యాకయ్య, శాంతయ్య, శ్రీను, గంగమ్మ, రవి పాల్గొన్నారు.



నెల్లికుదురు: ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్



గార్ల: ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు జాటోత్ ఝాన్సీలక్ష్మి

గార్ల: బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరుతూ జెడ్పీటీసీ సభ్యురాలు జాటోత్ ఝాన్సీలక్ష్మి మర్రిగూడెం, పూసలతండా, సరిహద్దుతండాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భూక్యా నాగేశ్వరరావు, గంగావత్ రాంసింగ్, ప్రవీణ్‌కుమార్, యాకూబ్‌పాషా, అర్జున, శంకర్ పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజుకు నివాళి

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సందర్భంగా మంగళవారం నాయకులు సీతారామరాజు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కందుల నాగరాజు, నాయకులు వివేక్, లక్ష్మి నారాయణ, విశ్వనాథం, సంతోష్, నాగేందర్, శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కురవి: మండలంలోని నారాయణపురం గ్రామంలో అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి అల్లూరి వంశీయులు అల్లూరి కిషోర్‌వర్మ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతాజీ సేవాసమితి అధ్యక్షుడు కందుల నాగరాజు, సంఘం నిర్వహణ కార్యదర్శి వివేక్, లక్ష్మీనారాయణ బోనగిరి, విశ్వనాథం, సంతోష్, నాగేందర్, శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గార్ల: మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని న్యూడెమోక్రసీ పార్టీ, తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు సక్రు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, హరినాయక్, శాంతికుమార్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకన్న, ప్రధాన కార్యదర్శి మహంకాళీ సలీం రామ్, కోశాధికారి గోపందాస్ కృష్ణ, చంద్రయ్య, నాగన్న, బాబురావు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి

దంతాలపల్లి: బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలన్ని బుట్టదాఖలయ్యాయని, వాటిని ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని, మోదీ, అమిత్‌షా మాట్లాడిన మాటలు భవిష్యత్‌లో దేశానికి ప్రమాదం అన్నారు. కార్యక్రమంలో నాయకులు ముంజపల్లి వీరన్న, గణేష్,యాకయ్య, ఏరుగొండ ప్రవీణ్, కొమురయ్య పాల్గొన్నారు.

పరామర్శ..

పెద్దవంగర: విలేకరి తాళ్లపెల్లి నవీన్ మరణం బాధాకరమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన నవీన్ ప్రమాదవశాత్తు మృతి చెందగా విషయం తెలుసుకున్న ఆయన మంగళవారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఆరుట్ల వెంకట్ రెడ్డి, జ్ఞానేశ్వరచారి, మాజీ ఎంపీటీసీ వెంకన్న, చిరంజీవి పాల్గొన్నారు.

'బీజేపీవి ప్రజావ్యతిరేక విధానాలు'

మహబూబాబాద్ రూరల్: ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడిద్దామని టీపీ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ మైస శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వ పాలనలో జరిగిన విధ్వంసాలను ప్రజలకు వివరించే కరపత్రాలను తెలంగాణ పీపుల్స్ జాయింట్ కమిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మల్యాల గ్రామంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మైస శ్రీనివాసులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించకుండా మరోసారి అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. దేశాన్ని అప్పులపాలు చేసి, ధరల పెరుగుదలను అరికట్టలేక దేశ సంపదను బడా వ్యాపారవేత్తలకు కట్టబెట్టి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం ద్వారా ఉద్యోగాల కల్పన మరిచిందన్నారు. రాజ్యాంగ బద్ధమైన పరిపాలన రావాలంటే, దేశ ప్రజాస్వామ్యం పరిడవిల్లాలంటే, లౌకిక విలువలు గలిగిన రాజ్యాంగ రక్షణకు పాటుపడే వారినే ఈ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మహబూబాబాద్ టీపీ జేఏసీ కన్వీనర్ మామిడాల సత్యనారాయణ, నాయకులు పట్టాభి లక్ష్మయ్య, షేక్ జానీ, ఓయూ రీసెర్చ్ స్కాలర్ రవికుమార్, శ్రీనివాసులు, రాధాకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మైస శ్రీనివాసులు

విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న డీఈ విజయ్

నెహ్రూసెంటర్: విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల నివారించేందుకు విద్యుత్ భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని విద్యుత్‌శాఖ డీఈ పి.విజయ్ అన్నారు. మహబూబాబాద్ డివిజన్ పరిధిలో వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా డీఈ విజయ్ మాట్లాడుతూ.. జిల్లాలో రైతులకు, ప్రజలకు, విద్యుత్ వినియోగదారులకు సిబ్బంది విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటిస్తూనే విద్యుత్ పొదుపు చేయాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏడీఈ ఆర్.శ్రీనివాసులు, ఏఈలు బోజ్యానాయక్, నవ్యశ్రీ, సంగీత, సబ్ ఇంజనీర్లు లక్ష్మణ్, మహేందర్, మధు, లైన్‌మన్లు, జేఎల్ఎం పాల్గొన్నారు.

విద్యుత్ భద్రతా వారోత్సవాలు

నెల్లికుదురు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం విద్యుత్ భద్రతా వారోత్సవాలను నిర్వహించారు. విద్యుత్ పొదుపు, ప్రమాదాలపై వినియోగదారులకు అవగాహన కల్పించినట్లు ఎస్ఈ నరేష్ తెలిపారు. కార్యక్రమంలో డీఈ మధుసూదన్, ఏడీఏ పాపిరెడ్డి, ఏఈ సిందు, ఎస్ఏఓ సంతోష్ పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను పంచాయతీకి అప్పగించాలి

నెల్లికుదురు: మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామ పంచాయతీ కార్యాలయానికి అప్పగించే విధంగా చర్య తీసుకోవాలని మండలంలోని సీతారాంపురం గ్రామస్తులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు వేల్పుల మల్లయ్య, ఆవుల భిక్షం మాట్లాడుతూ.. 2017లో ఓ ప్రైవేట్ కంపెనీ వాటర్ ప్లాంట్‌ను గ్రామానికి బహూకరించిందన్నారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోడ్డం సోమేశ్వరి చంద్రారెడ్డి ప్లాంట్‌కు భూమి దానంగా ఇచ్చాడని, ప్లాంటు ద్వారా వచ్చిన డబ్బులు తానే వాడుకున్నట్లు తెలిపారు. ఇప్పుడు ప్లాంటు మరమ్మతుకు వచ్చిందని, మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు అడిగితే బిల్డింగ్ నాది, ప్లాంట్ స్థలం నాది అని గ్రామస్తులను బెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. ప్లాంటును గ్రామ పంచాయతీకి అప్పగించి, అవినీతికి పాల్పడిన వారిపై విచారణ చేపట్టాలని గ్రామసులు కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు వెంకన్న, సోమయ్య, అయిలయ్య, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మయ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

సంక్షిప్త సమాచారం

కేసు నమోదు

గార్ల: మండలంలోని రాజుతండాకు చెందిన నూనావత్ రవీందర్ ఇంట్లో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా, పోలీసులు దాడి చేసి రూ.1625 విలువ గల మద్యం బాటిళ్లను పట్టుకొని అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ మంగళవారం తెలిపారు.

బీఎస్పీని గెలిపించాలి

కురవి: బీఎస్పీ అభ్యర్థి కోనేటి సుజాతను గెలిపించాలని పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోత్ పార్వతిరమేష్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కందికొండ, తట్టుపల్లి, చంద్యాతండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పరశురామ్, బాసునాయక్, రాజేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత.. ముగ్గురి అరెస్టు

కేసముద్రం: గంజాయి తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి సరుకును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు. ఇనుగుర్తికి చెందిన చీదురు హరీశ్, నాగెల్లి వెంకట ప్రసాద్, బేతమల్ల మనోహర్ మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో అనుమానాస్పదంగా కనిపించారు. ముగ్గురిని తనిఖీ చేయగా రూ.27,500 విలువైన కేజీ 100 గ్రాముల గంజాయి లభ్యమైంది. దీంతో సరుకు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేసినట్లు వంశీధర్ ఎస్సై తెలిపారు.

వడదెబ్బతో మహిళ మృతి

గార్ల: వడదెబ్బతో ఓ మహిళ మృతిచెందింది. ఈ ఘటన మంగళవారం గార్ల మండలం పినిరెడ్డిగూడెంలో జరిగింది. గ్రామానికి చెందిన భూక్య జ్యోతి(35) మామిడితోటలో కాయలు తెంపేందుకు కూలీ పనికి వెళ్లి ఇంటికి వచ్చి తీవ్ర అస్వస్థతకు గురైంది. హుటాహుటిన గార్ల సీహెచ్‌సీకి తరలించి చికిత్స జరిపిస్తుండగా మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా, రెక్కాడితే డొక్కాడని మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



జ్యోతి (ఫైల్)

రేవంత్‌రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దు

● మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ రూరల్: సీఎం రేవంత్‌రెడ్డి చెప్పే కల్లిబొల్లి మాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని ఎల్లంపేట, సోమ్లాతండా, లక్ష్మాతండా, బోట్యాతండా గ్రామ పంచాయతీలలో మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి మాలోతు కవిత కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, రామడుగు అచ్యుత్‌రావు, ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, ఓడీసీఈఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు రఘురాములు, సిరినాయక్, శ్రీనివాస్, సుజాతదేవేందర్ పాల్గొన్నారు.

కవితను గెలిపించండి

కేసముద్రం: మాలోతు కవితను మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు అన్నారు. కేసముద్రం విలేజ్‌లో ఉపాధి హామీ పనుల వద్ద బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఉదయం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకుడు నీలం దుర్గేష్, మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకన్న, రాహుల్, నర్సయ్య, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

డోర్నకల్: మాలోత్ కవితను గెలిపించాలని పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి కోరారు. మండలంలోని గొల్లచర్ల గ్రామంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మిరెడ్డి, నాయకులు సతీష్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: బీఆర్‌ఎస్ పార్టీతోను ప్రజా సంక్షేమం సాధ్యమని జెడ్పీటీసీ సభ్యురాలు తేజావత్ శారద అన్నారు. మండలంలోని వాల్యతండా, కోట్యతండా గ్రామ పంచాయతీల్లో జెడ్పీటీసీ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్, బాలాజీ, శంకర్, రవి, నరేష్ పాల్గొన్నారు.



దంతాలపల్లి: తూర్పుతండాలో మాట్లాడుతున్న రెడ్యానాయక్

తల్లి కోసం కూతురు ప్రచారం

కురవి: మాలోతు కవిత గెలుపు కోసం ఆమె కుమార్తె మహతి ఎన్నికల ప్రచారం నిర్వహించి ఆకట్టుకున్నారు. కురవిలో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజునాయక్, భరత్, నర్సింహరావు, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

బయ్యారం: బీఆర్‌ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని ఉప్పలపాడు ఉమ్మడి పంచాయతీ పరిధిలో జెడ్పీ చైర్‌పర్సన్ బిందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గణేష్, సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, శ్రీకాంత్, ఐలయ్య, లక్ష్మణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: మాలోతు కవితను గెలిపించాలని రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆరె వీరన్నయాదవ్ మచ్చర్లలో ఉపాధి పనుల వద్ద ప్రచారం నిర్వహించారు.



కురవి: ప్రచారం చేస్తున్న మహతి



బయ్యారం: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు

కాంగ్రెస్‌వి 420 హామీలు

దంతాలపల్లి: కాంగ్రెస్‌వి 420 హామీలే అని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలంలో ని పెద్దముప్పారం, బీరిశెట్టిగూడెం, దాట్ల, తూర్పుతండా, రామవరం, నిదానపురం, ఆగపేట, తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించాడు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారాపు వేణు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, నాయకులు మల్లారెడ్డి, సంజీవ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించాలి

నర్సంపేట: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య కోరారు. ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన బలరాంనాయక్‌ను గెలిపించాలని ఆయన సూచించారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో 'బీజేపీ బందీఖాన నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం' బుక్‌లెట్‌ను రంగయ్య మంగళవారం విడుదల చేసి మాట్లాడారు. బీజేపీ గడచిన పదేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలనూ తుంగలో తొక్కి సంపన్నులకు లబ్ధి చేకూర్చేలా తప్పుడు విధానాలు అవలంభించిందని చెప్పారు. రైతులకు, కార్మికులకు, అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేసిన బీజేపీని ఓడించాలని ప్రజలను కోరారు. అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రకటించిన బీజేపీకి తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని స్పష్టం చేశారు. బీజేపీని ఓడించాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, భూక్య సమ్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, ముంజాల సాయిలు పాల్గొన్నారు.

కొనుగోళ్లకు గన్నీ సంచుల కొరత

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లాలోని యాసంగి సీజన్ దాదాపు ముగిసింది. పంట ఎలా అమ్ముకోవాలని రైతులు గుబులు పడ్డారు. అయితే ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుండటంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇక తమ ధాన్యాన్ని ఎలాగైన అమ్ముకోవచ్చనే దీమాతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారు. కానీ ఇంతలోనే రైతులకు మరో టెన్షన్ వచ్చి పడింది. గాలి దుమారంతో వర్షాలు పడుతుండడంతో ప్రస్తుతం సరిపడా గోనె సంచులు లేవు. మార్కెట్‌లో సరిపడా బస్తాలు రైతులకు అధికారులు ఇవ్వడంలేదు.

కొనుగోళ్లపై ప్రభావం..

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచుల కొరత ధాన్యం కొనుగోళ్లపై ప్రభావం చూపనుంది. దాదాపు రైతులందరూ మిషన్ల ద్వారా పంట కోత చేపడుతున్న నేపథ్యంలో మార్కెట్లకు ట్రాక్టర్ల ద్వారానే ధాన్యం తరలిస్తున్నారు. దీంతో గతంలో లాగా ధాన్యం తరలించేందుకు పెద్దగా గన్నీ సంచుల అవసరం పడట్లేదు. కూలీలు పంట కోసిన చోట మాత్రం తప్పనిసరిగా గన్నీ సంచుల అవసరం పడుతుంది. అయితే రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లిన తర్వాత ధాన్యం కుప్పగా పోస్తారు. రైతుల వారీగా తమ వంతు వచ్చే వరకు వేచి ఉండాలి. అయితే రైతులు మార్కెట్‌లో ధాన్యం పోసిన దగ్గరి నుంచి కాంటా అయ్యే వరకు రైతులదే బాధ్యత. దీంతో గన్నీ సంచుల కొరత వల్ల ధాన్యం కాంటా అయ్యే పరిస్థితి లేదు. గన్నీ సంచులను కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన అధికారులు గన్నీ సంచులను రైతులకు ఇవ్వకపోవడం రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఈదులపూసపల్లిలో కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన ధాన్యం

బీజేపీ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

నెల్లికుదురు: బీజేపీ అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేది ఒక్క సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అని, పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణ కుండ గుర్తు ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర కార్గవర్గ సభ్యుడు గోవర్ధన్ కోరారు. మండల కేంద్రంలోని ఉపాధి హామీ పనుల వద్ద మంగళవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయన్న, నాయకులు లింగన్న, భిక్షపతి, లింగన్న, హరీశ్ పాల్గొన్నారు.

నీళ్లు రాకుండా చేశారు..

బయ్యారం: బయ్యారం, గార్ల మండలాల రైతుల భూములకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు రాకుండా మోసం చేసింది ఎవరో ఈ ప్రాంత రైతులు గమనించాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు.మోకాళ్ల మురళీకృష్ణను గెలిపించాలని బయ్యారంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు భిక్షం, వీరభద్రం, నాగేశ్వరరావు, శేషు పాల్గొన్నారు.